**ENADU** 23 JUN 2021

## యానాంలో పురపోరుకు సన్నాహాలు

యానాం: నాలుగు నెలల్లో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని పుదుచ్చేరి ప్రభుత్వాన్ని మద్రాస్ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో పుర సమరానికి యంత్రాంగం సమాయత్తమవుతోంది. ఎన్నికల కమిషనర్ పి. థామస్ ఆదేశాల మేరకు యానాం పురపాలక సంఘంలోని 14 వార్డుల ఓటర్ల జాబితాలను ఆదివారం వరకు ప్రదర్శిస్తారు. ఈ జాబితాల్లో అభ్యంతరాలుంటే ఈ నెల 27 సాయంత్రం అయిదు గంటల్లోగా తెలపాలని మున్సిపల్ కమిషనర్ గుజ్జు గౌరీసరోజ ప్రకటించారు.

## జిప్‌మెర్ రెండో దశ పనులు చేపట్టాలి

యానాం: యానాంలో రూ.36 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న జిప్‌మెర్ ఆసుపత్రి రెండో దశ పనులను మొదలుపెట్టాలని మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు జిప్‌మెర్ డైరెక్టర్ రాకేష్ అగర్వాల్‌ను కోరారు. పుదుచ్చేరి జిప్‌మెర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల్ని మంగళవారం ఆయన పరామర్శించారు.

## ఆరోగ్యశాఖ డీడీగా రవిశంకర్

యానాం: యానాం ఆరోగ్య శాఖ నూతన ఉప సంచాలకుడిగా డాక్టర్ టి.రవిశంకర్‌ను నియమిస్తూ పుదుచ్చేరి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం కరోనా వ్యాక్సినేషన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా ఆయన కొనసాగుతున్నారు. పదోన్నతిపై యానాం సబ్ జడ్జిగా నియమితులైన సెంథిల్ మురళి యానాం వచ్చి న్యాయమూర్తిగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

## 'వ్యాక్సినేషన్ చేతివాటం'పై విచారణకు ఆదేశం

యానాం: యానాంలోని జాకీర్ హుస్సేన్ ప్రాథమిక పాఠశాలలోని శాశ్వత టీకా కేంద్రంలో వ్యాక్సినేషన్‌లో ఉద్యోగులు చేతివాటం ప్రదర్శిస్తున్నారన్న అభియోగాలపై పరిపాలనాధికారి అమన్‌శర్మ మంగళవారం విచారణకు ఆదేశించారు.

**SAKSHI** 23 JUN 2021

## విశ్రాంత ఆర్‌ఏఓ మృతికి నివాళి

యానాం: నియోజకవర్గంలో విశ్రాంత ఆర్‌ఏఓ ఎంవీ సుబ్రహ్మణ్యం(75) మంగళవారం మృతి చెందారు. ఆయన మృతికి సంతాప సూచకంగా స్థానిక రీజినల్ అడ్మినిస్ట్రేటర్ కార్యాలయ సిబ్బంది మౌనం పాటించి ఆయనకు నివాళులర్పించారు. 2012లో ఆయన పరిపాలనాధికారిగా సేవలు అందించారు. కార్యక్రమంలో ఆర్‌ఏఓ అమన్‌శర్మ, సూపరింటెండెంట్ గోగు వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## యానాం ఆసుపత్రి డీడీగా రవిశంకర్

యానాం: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ డైరెక్టర్‌గా టి.రవిశంకర్‌ను నియమిస్తూ మంగళవారం ఎల్జీ తమిళిసై సౌందరరాజన్ ఆదేశాల మేరకు ఆరోగ్యశాఖ అండర్ సెక్రటరీ ఎ పునీతమేరీ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు డీడీగా కె సత్యనారాయణ వ్యవహరించారు. రవిశంకర్ నియామకం ఉత్తర్వులు తక్షణం అమలులోకి వస్తాయని పేర్కొన్నారు.

## నేడు ఉద్యోగులకు వ్యాక్సినేషన్

యానాం: యానాం నియోజకవర్గ పరిధిలోని అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు ఈనెల 23 బుధవారం కోవిడ్-19 ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆర్‌ఎఓ అమన్ శర్మ ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఉద్యోగుల కుటుంబాలు సైతం టీకా వేయించుకోవచ్చన్నారు.

## 30 వరకూ లాక్‌డౌన్ పొడిగింపు

యానాం: నియోజకవర్గంలో ఈ నెల 30వ తేదీ అర్ధరాత్రి వరకూ లాక్‌డౌన్‌ను పొడిగిస్తున్నట్లు ఆర్‌ఏఓ అమన్‌శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోజూ మధ్యాహ్నం 2 నుంచి మర్నాడు ఉదయం 6 గంటల వరకూ కర్ఫ్యూ అమలులో ఉంటుందన్నారు. రిటైల్ లిక్కర్ షాపులను ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ మాత్రమే తెరచి ఉంచాలని స్పష్టం చేశారు.

**ANDHRA JYOTHI** 23 JUN 2021

# పెండింగ్ పనులపై అధికారులతో మల్లాడి భేటీ

యానాం, జూన్ 22: యానాం నియోజకవర్గంలో తాను ప్రజాప్రతినిధిగా ఉన్న సమయంలో నిర్వహించిన పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను పూర్తిచేయాల్సిన బాధ్యత తనపై ఉందని ఆరోగ్యశాఖ మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. పుదుచ్చేరిలో ఉన్న అయన మంగళ వారం వివిధశాఖల అధికారులతో భేటీ అయ్యారు. యానాం నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలపై చర్చించారు. త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు.

**జిప్మేర్ డైరెక్టర్‌తో భేటీ:** యానాం నియోజకవర్గంలో జరుగుతున్న జిప్మేర్ అసుపత్రి నిర్మాణానికి సంబంధించి డైరెక్టర్‌తో భేటీ అయ్యారు. ఆసుపత్రిలో అన్ని వసతులు కల్పించి, వైద్యులు, సిబ్బంది ని నియమించాలని కోరారు. వైద్యులకు, సిబ్బంది కోసం క్వార్టర్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.



ప్రజాపనులశాఖ ఉన్నతాధికారులతో చర్చిస్తున్న మల్లాడి

## కరోనా మృతులకు రూ.లక్ష సాయం అందించాలి

యానాం, జూన్ 22: పుదుచ్చేరి రాష్ట్రంలో కరోనాతో పలువురు మృతి చెందారని, బాధిత కుటుంబాలకు రూ.లక్ష చొప్పున సహాయం అందించాలని ఆరోగ్య శాఖ మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు సీఎం రంగసామిని కోరారు. యానాం నియోజకవర్గంలోని పలు పెండింగ్ సమస్యలపై సీఎం రంగసామితో మంగళవారం మల్లాడి చర్చించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సీఎం హామీ ఇచ్చారని మల్లాడి తెలిపారు.

## రోగులకు ఎమ్మెల్యే పరామర్శ

యానాం, జూన్ 22: యానాం నియోజకవర్గానికి చెందిన పలువురు రోగులు పుదుచ్చేరిలోని జిప్మేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ జిప్మేర్ ఆసుపత్రికి వెళ్లి రోగులను పరామర్శించారు.అనంతరం జిప్మేర్ డైరెక్టర్‌తో ఎమ్మెల్యే భేటీఅయ్యారు.

## వ్యాక్సిన్ సిబ్బంది చేతివాటంపై విచారణ

యానాం, జూన్ 22: యానాం నియోజకవర్గంలో కరోనా వ్యాక్సిన్ వేసే ఇద్దరి సిబ్బంది ప్రభుత్వ అనుమతి లేకుండా ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి నుంచి రూ.1300తీసుకుని వ్యాక్సిన్ వేసినట్లు ఆరోపణలు రావడంతో విచారణకు ఆదేశించామని పరిపాలనాధికారి అమన్‌శర్మ తెలిపారు.

**PRAJA SAKTHI** 23 JUN 2021

## యానాం ప్రభుత్వాసుపత్రి డిడిగా రవిశంకర్

యానాం: యానాం ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ డైరెక్టర్‌గా టి.రవిశంకర్‌ను నియమిస్తూ మంగళవారం ఎల్జీ తమిళిసై సౌందరరాజన్ ఆదేశాల మేరకు ఆరోగ్యశాఖ అండర్ సెక్రటరీ ఎ.పునీతమేరీ ఆదేశాలు జారీచేశారు. ఇప్పటివరకు డిడిగా కె.సత్యనారాయణ వ్యవహరించారు. రవిశంకర్ నియామకం ఉత్వర్వులు తక్షణం అమల్లోకి వస్తాయని పునీతమేరీ పేర్కొన్నారు.

## యానాం సబ్ జడ్జిగా సెంథిల్ మురళి

యానాం: యానాం సబ్ కోర్టు జడ్జిగా తిరునల్వేశి మూడవ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఎన్ సెంథిల్ మురళీని